# బావొచ్చాడు

**-డి.వి.డి.ప్రసాద్**

"ఏంటో ఇంకా సరోజ రాలేదు" రామారావు ఇలా అనుకోవడం ఏ పదోసారో! అందమైన సాయంకాలం వేళ. బీచ్ చాలా సందడిగా ఉంది. ప్రేమికుల జంటలతో, విహారానికి వచ్చిన వారితోనూ, పిల్లల కేరింతలతోనూ చాలా ఉత్సాహభరితంగా ఉంది వాతావరణం. ఉవ్వెత్తున పడి లేచే కడలి తరంగాలతో సముద్ర ఘోష తోడై అందర్నీ మరింత రంజింపజేస్తోంది.

రోజూలాగైతే రామారావు, సరోజ ఈ లోకాన్ని మరచి ప్రేమ సామ్రాజ్యంలో విహరించేవారు. స్వీట్ నథింగ్స్ చెప్పుకునేవారు. అయితే ఈరోజు సరోజ ఇంకా రాకపోవడంతో ఒంటరివాడైన రామారావు ఏమాత్రం ఎంజాయ్ చేయలేకపోతున్నాడు. మధ్యమధ్యలో వాచీ చూసుకుంటున్నాడు.

రామారావుకి, సరోజతో పరిచయం అయింది కాలేజీ రోజుల్లో. రామారావు చదువులో ఎప్పుడూ ముందుండేవాడు. అలాగే అతనితో చదువులో పోటీ పడే సరోజ కాలేజీలో చెప్పుకోదగ్గ అందగత్తె. అందుకే వారిద్దరి జోడీ అద్భుతమైనది. వారి పరిచయం ప్రేమగా మారడానికి ఎక్కువరోజులు పట్టలేదు. అయితే హద్దులు మీరని వారి ప్రేమ చదువు పూర్తయి ఉద్యోగంలో చేరాక మరింత ఎక్కువయింది. నిత్యం షికార్లు, సినిమాలు, షాపింగ్‌లతో వారికి ప్రపంచమే తెలియడంలేదు. జగమంతా ప్రేమమయంగా కనిపిస్తోంది ఆ ప్రేమికుల జంటకు.

అప్పుడే ఉద్యోగంలో చేరి మూడేళ్ళు పూర్తి కావడంతో ఇంట్లో పెళ్లి గురించి పోరు అధికం కావడంతో ఇక తొందరగా పెళ్లి ప్రస్తావన తీసుకురావాలని అనుకుంటున్నాడు రామారావు. ఇద్దరి కులాలు, స్టేటస్ దాదాపుగా ఒక్కటే కావడంతో పెద్దలెవరికీ అభ్యంతరాలు ఉండవు. అలా సమయం గడిచిపోతోంది. చాలా సమయం వృధాగా గడిచిపోవడంతో సరోజపై చిరుకోపం వచ్చింది. ఇంతలో సరోజ రానే వచ్చింది. ఆమె శరీరం నుంచి వచ్చే పరిమళం అతన్ని మత్తుగా ఆవరించింది. ఆమె రావడంతోనే అతని చిరుకోపం చప్పున మాయమైంది.

"ఏమైంది సరోజా! ఇవాళ ఇంత ఆలస్యం అయింది? గంటసేపటినుంచి ఒక్కడ్నే కూర్చుని చాలా బోర్ కొట్టింది" అన్నాడు రామారావు సుతారంగా ఆమె ముఖంమీద పడ్డ ముంగురులు సవరిస్తూ.

"ఏం చేయను? నేను బయలుదేరే సమయానికి సరిగ్గా ముంబాయి నుండి ఫోన్ వచ్చింది మా అత్తయ్య దగ్గర్నుండి. వాళ్లతో మాట్లాడేసరికి టైం తెలియలేదు. వచ్చే ఆదివారమే మా అత్తయ్య, మామయ్యలతో బావ కూడా వస్తున్నాడు. త్వరలో వాళ్ళు అమెరికా వెళ్తారట. అన్నట్లు మా బావ ఎంత బాగుంటాడో తెలుసా? తెల్లగా, కర్లీ హెయిర్‌తో చాలా అందంగా ఉంటాడు. పేరు రిత్విక్. పేరుకు తగ్గ రూపం. మాట్లాడుతుంటే సమయం తెలియదనుకో. అందుకే ఆలస్యమయింది" గలగలా మాట్లాడిందామె తన ఆలస్యానికి కారణం వివరిస్తూ.

ఆమె ముఖం వైపు చూసాడు రామారావు.

చాలా ఉత్సాహంగా ఉందామె. అత్తయ్య, మామయ్య రాబోతున్నారనా లేక బావ వస్తున్నాడనా? రవ్వంత అసూయ చెందాడు రామారావు ఆమె తన బావ గురించి చెబుతుంటే. మధ్యలో ఈ బావెవరో? తనకి పోటీగా తయారైనట్లున్నాడు. ఏం చేస్తున్నాడు? ఇంజనీరా? డాక్టరా? లేక బిజినెస్ మానా? రామారావు మనసు పరిపరివిధాలా పోతోంది. ఇంతకుముందెన్నడూ వాళ్లమధ్య సరోజ బావ గురించి ప్రస్తావన రాలేదుమరి. క్షణంలో రామారావుకి సరోజ బావంటే ద్వేషం, అసూయ ఏర్పడిపోయింది. ఎందుకంటే సరోజ బావ గురించి చెబుతుంటే ఆమె కళ్లల్లో మెరుపు అతను గమనించకపోలేదు.

"ఏంటీ? నిన్ను వెయిట్ చేయించినందుకు కోపంగా వుందా రాముా! సారీ...ఏమనుకోకు నేను ఆలస్యంగా వచ్చినందుకు. ఒంటరిగా తోచక నీ మూడ్ ఆఫ్ అయినట్లుంది. పద! పార్లర్‌కి వెళ్లి ఐస్‌క్రీమ్ తిని రిలాక్స్ అవుదాం" అందామె లేస్తూ.

రామారావు ఆలోచనల్లోంచి తేరుకోకుండానే ఆమెను అనుసరించాడు.

ఇద్దరూ ఐస్‌క్రీమ్ పార్లర్‌లోకి వెళ్లి ఓ మూల కూర్చున్నారు.

"రామూ! ఇవాళ నేను త్వరగా వెళ్లాలి. షాపింగ్ ఉంది. అత్తయ్యకీ, మామయ్యకే కాక బావకి కూడా మంచి డ్రెస్ తీయాలి. బావకో మంచి బంగారు రింగ్ కొనాలి. నాతోపాటు షాపింగ్‌కు వస్తావా?" అని అడిగిందామె.

"నేను వచ్చేవాడ్నేగానీ మన క్లాస్‌మేట్ కృష్ణమూర్తి తెలుసుకదా...అతను నా రూమ్‌కి వస్తానన్నాడు. చాలారోజులైంది వాడ్ని కలిసి. అది సరే! మీ బావ వస్తే నన్ను పిలుస్తావుకదా. పరిచయం చేసుకోవాలికదా" అన్నాడు ఆమెవైపు చూస్తూ.

ఫక్కున నవ్విందామె. ఆమె అలా నవ్వుతుంటే బుగ్గలు సొట్టలుపడి మరింత అందంగా కనిపించింది రామారావుకి. ఆమె నవ్వంటే రామారావుకి చాలా ఇష్టం. ఆమె నవ్వుతుంటే ముత్యాల జల్లు కురిసినట్లు ఫీలవుతాడు. ఒక్కక్షణం పరవశించిపోయాడు. ఎర్రని ఆమె అధరాలమీద చుంబించాలన్న కోర్కెను బలవంతంగా నిగ్రహించుకున్నాడు.

మళ్లీ ఆమె బావ గుర్తుకువచ్చి "ఏం పరిచయం చేయవా మీ బావను? మీ బావ గురించి నాకెప్పుడూ చెప్పలేదే? ఏం చేస్తున్నాడు మీ బావ? డాక్టరా? ఇంజనీరా?" అన్నాడు.

మళ్లీ కిలకిలా నవ్వి గిలిగింతలు పెట్టింది రామారావుని.

"చూస్తావుగా మా బావను. ఆదివారం తప్పకుండా ఇంటికి రావాలి సుమా. మరి నేను వెళ్లవస్తాను షాపింగ్‌కు..బై.." అందామె.

తనూ లేచాడు. ఆమె స్కూటీపై వెళుతుంటే ఆమెను తననుంచి ఏదో అదృశ్యహస్తం వేరు చేస్తున్నట్లుగా ఫీలయ్యాడు.

సరోజ తనతో ఎప్పుడూ వాళ్ల బావ గురించి చెప్పలేదు.

హఠాత్తుగా ఇప్పుడెక్కడ్నుంచి తనకు పోటీగా బయలుదేరాడు? తమ ప్రేమ ఫలించిందని, ఇక పెళ్లి చేసుకోవడమే తరువాయి అని భావిస్తున్న

తరుణంలో ఈ అవాంతరమేమిటో రామారావుకి అంతుపట్టలేదు. అయినా సరోజ తనని ప్రేమించి వాళ్ల బావని పెళ్లి చేసుకుంటుందా? ఏమో! అతను తనకన్నా అన్నివిధాలా అధికుడైతే అటువైపు ఆమె మొగ్గు చూపితే? ఛ...ఛ...తనెంత అవివేకంగా ఆలోచిస్తున్నాడు? ఆమె ప్రేమపై తనకి పూర్తి స్థాయి నమ్మకం లేదా? ఆమెను తను సరిగ్గా అర్థం చేసుకోలేదా? అయితే ఆమె తల్లిదండ్రులు ఒకవేళ ఆమెపై వత్తిడి తెస్తే? ఎంతవుంది ఏకమై వచ్చినా సరోజ తనదే.

ఇలా ఆలోచనల్లోంచి పూర్తిగా తేరుకోకుండానే రూమ్‌కి చేరుకున్నాడు. కృష్ణమూర్తి రాగానే తన బాధంతా అతనిముందు ఏకరువు పెట్టాడు రామారావు.

"మూర్తీ! సరోజకి బావ ఒకడు ఉన్న సంగతి నాకింతవరకూ తెలీదురా. ఇప్పుడు ఉన్నట్టుండి ఊడిపడ్డాడు. ఈ ఆదివారం వస్తున్నాడట. అయితే సరోజ నన్ను మనస్ఫూర్తిగా ప్రేమించిందనుకో. అయితే ఆమె తల్లిదండ్రులు ఒకవేళ పట్టుబడితే ఆమె ఎదురుచెప్పగలదా? ఆమె బావ నా పాలిట విలన్ అయిపోయాడు. నువ్వే ఏదైనా సలహా పడేయ్" అన్నాడు.

కృష్ణమూర్తి, రామారావు ఇద్దరూ మంచి ఫ్రెండ్స్. ఇద్దరిమధ్యా అరమరికలుగానీ, దాపరికాలుగానీ లేవు. అసలు సరోజా, రామారావుల ప్రేమకి అతనో వారధిగా పని చేసాడు.

"ఆదివారం వాళ్ల బావ వస్తున్నాడు కదా. ఆ రోజు నువ్వు స్వీట్స్ తీసుకుని వాళ్లింటికి వెళ్లు. సరోజ తల్లిదండ్రులనే కాక వాళ్ల అత్తమామలని కూడా కలిసినట్లు వుంటుంది. పనిలో పని మీ పెళ్లి విషయం కూడా



పెద్దవాళ్లతో ధైర్యంగా ప్రస్తావించు. రమ్మంటే నేనూ వస్తాను ఆ రోజు నీకు కంపెనీగా'' అన్నాడు కృష్ణమూర్తి. అతని మాటలు విన్న రామారావు కొద్దిగా ఉపశమించాడు. 'అలాగే' అన్నాడు అన్యమనస్కంగా.

***

మరో మూడురోజులు భారంగా గడిచాక ఎదురుచూసిన రోజు రానే వచ్చింది. ఆ రోజు నుండి సరోజను మరిక కలవలేకపోయాడు. రామారావు ఆఫీసుకు కూడా ఆమె రాలేదు. సెల్ ఆఫ్ చేసి ఉంది. దాంతో అతను మరింత డీలా పడిపోయి దేవదాసులా తయారయ్యాడు. గడ్డం కూడా పెంచేసాడు.

కృష్ణమూర్తి వచ్చేంతవరకూ ఈ లోకంలోలేడు రామారావు.

"ఏంటోరా! మూడురోజులైంది సరోజని చూసి. పైగా సెల్‌లో కూడా దొర కడంలేదు. నాకెందుకో మా ప్రేమపైన నమ్మకం సడలుతోందిరా'' అన్నాడు విరక్తిగా.

## పిచ్చికుక్క కరిస్తే...


మన పల్లెల్లో ఎవరికయినా రేచీకటి వస్తే ఏడిళ్ల భిక్షంతో సరిపెడతారు. వరుసగా ఏడు రోజులు చీకట్లో ఏడిళ్లల్లో రోగిచేత బిచ్చమెత్తిస్తారు. ఆ తిండి తింటే రేచీకటి పోతుందని ఓ నమ్మకం. అంతేకాదు, పిచ్చి కరిస్తే కూడా బొడ్డు చుట్టూ ఇంజెక్షన్లు చేయించుకోరు. మంత్రాలు వేయిస్తారు. మంత్రించిన నీళ్ళు తాగిస్తారు. విభూదులు, కుంకుమలు పెట్టిస్తారు. ఉత్తర భారతదేశంలో కుక్క కరిస్తే ఆ వ్యక్తికి ఏడిళ్ల రొట్టె తినిపిస్తారు. డాక్టర్‌కు చూపించినా మరో మందు వాడినా కూడా ఏడిళ్ల రొట్టె ఫలితం దక్కదని అక్కడి పెద్దలు చెబుతారు. ఒక పల్లెలో ఒక యువకునికి కుక్క కరిచింది. దురదృష్టవశాత్తు అది నిజంగానే పిచ్చికుక్క. అయినా అతడి తల్లిదండ్రులు ఏడిళ్ల భిక్షంతో సరిపెట్టేసారు. అంతే... ఆ యువకునికి పిచ్చి ముదిరి దారుణంగా బాధపడి చివరికి చనిపోయాడు.

-వాసాల

## హోదాకి చిహ్నం

అడవులు, కొండల మధ్యన నడపడానికి జీపు అద్భుతంగా ఉపయోగపడుతుంది. పూర్వం జీపుల్ని అమెరికన్ ఆర్మీలో ఉపయోగించేవారు. ఆ తరువాత జీపు వాడకం హోదాకీ, దర్పానికీ చిహ్నమయింది. ఇలా మామూలుగా ఉపయోగించబట్టే ఈ వాహనాన్ని జిపి అనేవారు. అంటే జనరల్ పర్పస్ అన్నమాట. అదే రానురాను జీపు అయిపోయింది.

-టి.అనూరాధ




"చాల్లే దేవదాసులా ఫోజు నువ్వూనూ. గడ్డం గీసి త్వరగా తయారుకా వెళ్దాం'' అన్నాడు.

అన్యమనస్కంగానే గబగబా తయ్యారై బయలుదేరాడు రామారావు.

వాళ్లిద్దరూ సరోజ ఇంటికి చేరేసరికి ఆమె ఒక్కర్తే హాల్లో కనిపించింది.

"హలో రామూ! రా...నీకోసమే ఎదురు చూస్తున్నాను. సారీ నాకు వీలవ లేదు వద్దామన్నా. ఫోన్ చేద్దామన్నా తీరికలేదు'' అంటూ కృష్ణమూర్తిని కూడా పలకరించింది. ఆమె అలా అనేసరికి రామారావు మరింత నిరుత్సాహం చెందాడు. 'కనీసం తనకి ఫోన్ కూడా చేయలేనంత బిజీ అయిపోయిందా బావ గురించి షాపింగ్ చేయడం కోసం' అనుకున్నాడు విరక్తిగా.

"అత్తయ్యా మామయ్యలతో అమ్మానాన్న కూడా గుడికి వెళ్లారు. కొద్దిసే పట్లో వచ్చేస్తారు కూర్చోండి'' అని కాఫీ, టిఫిన్ తేవడానికి వాళ్లు వారించేలోగా లోపలకు వెళ్లిందామె.

టెన్షన్‌తో సతమతమవుతున్న రామారావుకి మాటలు కరువయ్యాయి. టిఫిన్ కెలకసాగాడు. ఇక మాట్లాడడం కృష్ణమూర్తి వంతయింది.

పావుగంటలో వాకిట్లో కారాగింది. అందులోంచి దిగారు సరోజ తల్లిదం డ్రులు, వారి వెనుక ఆమె అత్తయ్య మామయ్యలు. రివ్వున బయటకు వెళ్లింది సరోజ. తిరిగి లోపలకు వస్తూ "రామూ! నేను చెప్పలేదూ మా బావ గురించి. రిత్విక్‌ను పరిచయం చేస్తాను'' అని వాళ్లత్తయ్య చేతిలోంచి రెండేళ్ల బాబుని అందుకుంది ఆమె.

"చూసావా రామూ మా బావని. యాపిల్ పండులా ఎర్రగా ఎంత ముద్దొ స్తున్నాడో చూడు. ఈ కర్లీహెయిర్‌తో ఎంత అందంగా ఉన్నాడో'' అని రామా రావు చేతికి అందించింది బాబుని.

ముద్దులొలికే బాబుని చూస్తూ బిత్తరపోయాడు రామారావు. అతని టెన్షన్ అంతా క్షణంలో పటాపంచలైంది. నోట మాట రాక నిలబడ్డాడు. గత మూడు రోజులుగా అనుభవిస్తున్న వ్యథ గుర్తుకువచ్చి కాస్త సిగ్గుపడ్డాడు.

తేరుకుని సరోజ తల్లిదండ్రులకు నమస్కరించి సరోజ పరిచయం చేయగా ఆమె అత్తయ్య, మామయ్యలను కూడా పలకరించాడు రామారావు.

రామారావుని క్రీగంట చూసి లోలోపల నవ్వుకుంది సరోజ. రామారావు పరిస్థితి ఆ రోజే గమనించింది. అతన్ని ఆట పట్టించాలని చెప్పలేదు.

అప్పుడే సరోజను చూసిన రామారావుకి అంతా అర్థమయింది. తనని కావాలని సరోజ ఆట పట్టించిన వైనం తెలిసి ఆమెవైపు చూసి హాయిగా నవ్వాడు. 'చూసావా నీ ప్రేమ చెక్కు చెదరనిది' అన్నట్లు కృష్ణమూర్తి, రామా రావును చూస్తూ కళ్లతోనే సైగ చేసాడు పెళ్లి విషయం ప్రస్తావించడానికి ఇదే సరైన సమయం అంటూ.

రామారావు దృఢ నిశ్చయంతో కదిలాడు కాబోయే మామగారివైపు.

అదిచూసి విషయం అర్థమై బుగ్గలు సిగ్గుల కెంపులు కాగా లోపలికి జారు కుంది సరోజ. ఆమె తమ విషయం ముందే తల్లిదండ్రుల చెవిన వేసి వుంచింది మరి.

***

వాళ్ల పెళ్లయిన నెలరోజుల తరువాత ఓ రోజు రామారావు అన్నాడు ఉత్సా హంగా సరోజతో.

"ఈరోజు ట్రైన్‌లో అత్తమామయ్యలతోపాటు మా మరదలు కూడా వస్తోంది. ఎంత అందంగా ముద్దొస్తూ వుంటుందో తెలుసా?'' అన్నాడు.

"ఆ.. తెలుసు. నాకూ ఫోన్ చేసారు. ఆ పాపతో ఆడుకోవాలని నాకూ ఉంది'' అందామె. ఆమెను ఆట పట్టించాలన్న అతని కోరిక నెరవేరకపోవ డంతో ఆమెను దొరకబుచ్చుకుని కౌగిట్లో బంధించాడు.

కిలకిలా నవ్విందామె తనపై తన ట్రిక్ ప్లే చేయడంలో విఫలమైన రామారా వును అల్లరిగా చూస్తూ.

★